






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 30 ఆగస్టు 2025


పేజీలు 8


## గణేష్ నిమజ్జనంలో ఉత్రిక్తత

- నిలిచిపోయిన నిమజ్జనం
- భారీగా చేరుకున్న పోలీసులు
- ప్రార్థన మందిరం వద్ద ఘటన
- సంఘటన స్థలానికి చేరుకున్న జాయింట్ కలెక్టర్

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నెల 27న వినాయక చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు.

మిగతా 2లో



నిలిచిపోయిన వినాయక నిమజ్జనం దృశ్యం

## బ్రతికుండగానే..చంపేశారు



బాధితురాలు ఈడిగ లక్ష్మీదేవి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** బ్రతికున్న ఈడిగ లక్ష్మి దేవిని అధికారుల చంపేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో ఈడిగ లక్ష్మిదేవి గత నెలలో రేషన్ తీసుకువడానికి రేషన్ దుకాణంకు వెళ్లగా ఆమె రేషన్ కార్డు 28135233 30నందు పేరు చూపించడంలేదని డీలర్ తెలిపిన సమాచారంతో సచివాలయ అధికారులను సంప్రదించిన లక్ష్మిదేవికి వింత ఘటన ఎదురైంది.రేషన్ కార్డులో కొడుకు,కోడలు, మనవడి పేర్లు మాత్రమే

మిగతా 2లో

- నాణ్యత పేరుతో తక్కువకు కొనుగోలు చేయ్యొద్దు
- మార్కెటింగ్ అధికారులకు సూచించిన కలెక్టర్
- ఉల్లి ధరల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- ఉల్లి మార్కెట్‌యార్డును పరిశీలించిన కలెక్టర్,జేసీ,ఎస్‌పి

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** రైతులకు నష్టం జరుగకుండా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్,జెసి డా.బి నవ్యలతో కలిసి కలెక్టర్ కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో పర్యటించారు.ఉల్లి విక్రయాలపై రైతులతోమాట్లాడిన అనంతరంమార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిలా

మిగతా 2లో

## రైతులకు నష్టం జరుగకుండా

# ఉల్లి కొనాలి



ఉల్లిని పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

## అట్టహాసంగా విఘ్నేశ్వరులకు వీడ్కోలు

- భక్తుల మధ్య వైభవంగా సాగిన వినాయకుల ఊరేగింపు
- తెలుగుగంగ వద్ద నిమజ్జనమైన గణనాథులు



నిమజ్జనానికి బయలు దేరిన గణనాథులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సర్వ విఘ్నాలను తొలగించు విఘ్నేశ్వరా అంటూ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు గణ నాథులకు అట్టహాసంగా వీడ్కోలు పలికారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ రూపాలలో ఉన్న వినాయకుడి విగ్రహాలను మండపాల్లో ప్రతిష్ఠించారు. మూడు రోజుల పాటు గణనాథుడికి వివిధ రకాల ఫల, పత్ర, పుష్పాలతో ప్రత్యేక పూజలు చేసి సకల విఘ్నాలను తొలగించాలంటూనైవేద్యం సమర్పించి భక్తులు

మిగతా 2లో

### విజయ డెయిరీ పాలసేకరణ లక్ష్యం

## 467 లక్షల లీటర్లు

- పాల అమ్మకం లక్ష్యం..394 లక్షల లీటర్లు
- ఈ ఏడాది వార్షిక టర్నోవర్ లక్ష్యంరూ.393 కోట్లు
- నెయ్యి తయారీ ఉత్పత్తి లక్ష్యం 630 టన్నులు
- పాడి రైతులకు ప్రతి ఏటా బోనస్ చెల్లింపులు
- రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం
- 38వ వార్షిక సర్వసభ్య సమావేశంలో చైర్మెన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఏటా పాడి రైతులకు క్రమం తప్పకుండా బోనస్‌లనుచెల్లిస్తున్నామని విజయ డెయిరీ చైర్మెన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే డెయిరీ లక్ష్యమన్నారు. పాల ఉత్పత్తి పెంపుదలతో పాటు రైతుల పాడి కొనుగోలుపై సబ్సిడి

మిగతా 2లో




సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ ఎస్వీ జగన్మోహన్‌రెడ్డి

## లంభోదరా.. వెళ్ళిరావయ్యా

- ఎమ్మిగనూరులో ఘనంగా గణపతి నిమజ్జనం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన గణనాథులు
- తుంగభద్ర దిగువ కాలవ దగ్గర ఏర్పాట్లు
- అదరహో అనిపించిన బాణసంచా..
- భక్తీ శ్రద్ధలతో.. సాంస్కృతిక కార్యక్రమం

**ఎమ్మిగనూరు టౌన్ / మేజర్ న్యూస్ ప్రతినిధి :** మాలో ఉన్న విఘ్నాలన్నీ తొలగించడానికి వచ్చిన ఓ విఘ్నరాయ.. మూడు రోజుల పాటు మా పూజలు అందుకున్నా పార్వతీపుత్ర.. లంబోదరా ఇక వెళ్లి రావయ్య అంటూ శ్రీ గణనాథుని నిమజ్జనం ఎమ్మిగనూరులో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ.. నేల తాళాలు డ్రమ్స్‌తో.. ఊరేగింపులో డాన్సులు చేస్తూ వీధుల

మిగతా 2లో



# రైతులకు నష్టం జరుగకుండా ఉల్లి కొనాలి

(మొదటి పేజి తరువాయి)


మార్కెటింగ్ అధికారులు, ట్రేడర్స్‌తో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉల్లి రైతులతో మాట్లాడారు. ఉల్లి నాణ్యతను పరిశీలించారు. పంట దిగుబడి ఎంత వచ్చింది, గత ఏడాది ఎంత రేట్ వచ్చింది, ఈ ఏడాది ఎలా ఉంది అని రైతులతో ఆరాతీశారు. వర్షాల వల్ల పంట దెబ్బతి నిందని, ధర చాలా తక్కువగా ఉందని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఈఅంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ రైతులకు చెప్పారు. తదనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ మార్కెట్ యార్డుకు ఎంత పరిమాణంలో ఉల్లి వస్తోంది, ఎంత మంది లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు, అమ్మకాల వివరాల గురించి అధికారులతో ఆరా తీశారు. రైతులకు ప్రయోజనం కలిగేలా ఉల్లి విక్రయాలు జరగాలని, లైసెన్స్ కలిగిన వ్యాపారులతో కొనుగోలు చేయించాలని, రైతు బజార్‌లలో కూడా ఉల్లి కొనుగోలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ కమిటీ సెక్రటరీని ఆదేశించారు. వ్యాపారులు నాణ్యత పేరుతో మరీ తక్కువ ధరకు కొంటే ఎలా అని కలెక్టర్ వ్యాపారులను ప్రశ్నించారు. మహారాష్ట్ర ఉల్లి చాలా ఉండటం వల్ల, వర్షాల వల్ల నాణ్యత లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం లేదని


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

వ్యాపారులుకలెక్టర్ దృష్టికితెచ్చారు. ఉల్లి నాణ్యతను పరిశీలించామని కొంత బాగానే ఉందని నాణ్యత పేరుతో రూ. 4లు, రూ. 5లకు కొంటే ఎలా అని కలెక్టర్ ట్రేడర్లను ప్రశ్నించారు. ధరల విషయంలో సహేతుకంగా వ్యవహరించాలని వ్యాపారులకు సూచించారు. రైతులు ఉల్లిని లేట్ ఖరీఫ్‌లో సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. కోడుమూరులో ఉల్లి విక్రయాలు జరిగేలా ప్రతిపాదనలు పంపాలని మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులును ఆదేశించారు. గతంలోనే ఈ అంశంపై చర్చించి, ప్రతిపాదనలు పంపాలని సూచించామని, వెంటనే ఎస్టిమేట్స్ వేయించి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సి బెళగల్, కోడుమూరు, గూడూరు తదితర మండలాల రైతులకు దూరం తగ్గి ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని మార్కెట్‌యార్డులో పనులు నెమ్మదిగా సాగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు పూర్తి కాకపోవడం ఏంటని మార్కెటింగ్ ఏడిని ప్రశ్నించారు. జాప్యం లేకుండా పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ యార్డు కమిటీ ఛైర్‌పర్సన్ అజ్మత్‌బీ, మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, హార్టికల్చర్ ఏడి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, యార్డు సెక్రటరీ జయలక్ష్మి, ఆర్డీఓ సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో ఉద్రిక్తత

(మొదటి పేజి తరువాయి)


ప్రార్థనా మందిరం వద్ద దృశ్యం


ఇరువర్గాలు ఘర్షణ పడుతున్న దృశ్యం

గతంలో మాదిరిగానే మూడవ రోజు వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. వెలుగోడు బస్టాండ్‌సమీపంలోని ఒక ప్రార్థనా మందిరం వద్ద విగ్రహాలు వెళ్ళె క్రమంలో ఉద్రిక్తత తలెత్తింది. వినాయక నిమజ్జనంలో ఏర్పాటు చేసిన మంగళవాయిద్యాలపై ఒక వర్గం అభ్యంతరం వ్యక్తంచేసింది. మరో వర్గం ప్రతి ఏటా ఇలాగే జరుగుతుందని మంగళవాయిద్యాలతోనే నిమజ్జనం జరుగుతుందని అధికారులకు విన్నవించారు. మంగళవాయిద్యాలతో వెళ్ళెందుకు ఒక వర్గం అంగీకరించకపోవడంతో ఉద్రిక్తత తలెత్తింది. సంఘటన వద్దకు ఆత్మకూరు ఆర్డీవో , డిఎస్పీలు చేరుకున్నారు. ఇరువర్గాలతో అధికార యంత్రాంగం చర్చలు జరిపింది. ఇరువర్గాల మధ్య రాజీ కుదుర్చేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నించింది. ముందు జాగ్రత్తగా పోలీసు బలగాలను రప్పించారు. వజ్ర వాహనాన్ని పోలీసులు సిద్ధం చేశారు. చివరి సమాచారం అందే వరకు వినాయక నిమజ్జనం నిలిచిపోయింది. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా,జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఘటన స్థలికి చేరుకొని ఇరువర్గాలతో చర్చలు జరుపుతున్నారు.

# బ్రతికుండగానే.. చంపేశారు

(మొదటి పేజి తరువాయి)

లక్ష్మిదేవి చనిపోయినట్టు చూపిస్తుందని సచివాలయ సిబ్బంది తెలిపిన సమాచారంతో ఒక్కసారిగా షాకుకు గురైయానని లక్ష్మి దేవి తెలిపారు. లక్ష్మీదేవి నుండి రాబడిన సమాచారం మేరకు బ్రాహ్మణ దొడ్డి సచివాలయం అధికారులను విచారించగా సర్వర్ సమస్యతో ఇలా జరిగి ఉంటుందని తెలిపారు. పూర్తి సమాచారం కోసం సిఎస్ డీటీ తో రాబడిన సమాచారంతో వీఆర్ఓ తప్పుగా డెత్ నమోదు చేశారాని,ఇదే సమస్యను తహాశీల్దార్ లాగిన్లో తప్పును సరిది ద్దవచ్చుని విఆర్ఓకు సూచించానని సీఎస్ డీటీ తెలిపారు. అధికారుల తప్పుడు నమోదు వల్ల బ్రతికున్న వ్యక్తులను చంపేశారని అందుకే రెండు నెలల నుండి ఈడిగ లక్ష్మిదేవికి రేషన్ అందకుండా చేశారాని కుటుంబ సభ్యులు తెలిపారు.

అద్దె భవనాలు కావాలి

నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి నంద్యాలలో అద్దె భవనాలు కావాలి. నంద్యాల నందు ఆసక్తి గల ఇంటి యజమానులు సంబంధిత వివరాలతో రెండు దినాలలో నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నందు ధరఖాస్తు చేసుకోవాలి

జిల్లా రిజిస్ట్రార్
నంద్యాల

### నిమజ్జనానికి తరలి వెళ్లిన

# గణనాధులు

**- గ్రామాలలో లంబోదరునికి వీడ్కోలు**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని వడ్డేమాన్, అల్లూరు బ్రాహ్మణ కొట్టుకూరు, కోనేటమ్మ పల్లె, కోళ్ల బావాపురం,దామగట్ల,మల్యాల తదితర గ్రామాలలో వినాయకుడిని పురవీధుల గుండా ఊరేగిస్తూ అంగరంగ వైభవంగా యువకుల ఉత్సాహం కేరింతలతో బాజా భజంత్రీలు ,డ్రమ్స్ వాయిస్తూ హంగామా తో లంబోదరుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయకుడికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. వడ్డేమాన్ గ్రామంలో వాల్మీకి యూత్ నాయకుడు కరెంట్ నవీన్ ఆధ్వర్యంలో గ్రామంలో మూడు రోజులపాటు అల్పాహారంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామీణ ప్రాంతాలలో బ్రాహ్మణ కొట్టుకూరు ఎస్సై తిరుపాల్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



# విజయ డెయిరీ పాల సేకరణ లక్ష్యం 467 లక్షల లీటర్లు

(మొదటి పేజి తరువాయి)


హాజరైన సొసైటి ఛైర్మెన్లు

అందజేయడం జరుగుతుందన్నారు. కర్నూలులోని విజయ డెయిరీ ఆవరణంలో కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి 38వ వార్షిక సమావేశం ఛైర్మెన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో పాలక మండలి అజెండాలోని అంశాలను చర్చించారు. జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 2026 - 2027వ సంవత్సరం పాలసేకరణ 467లక్షల లీటర్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పాల అమ్మకం 394 లక్షల లీటర్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. నెయ్యి తయారీలో భాగంగా 630 టన్నుల ఉత్పత్తి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. గత ఏడాది వార్షిక టర్నోవర్ రూ. 319 కోట్లు కాగా ఈ ఏడాది టర్నోవర్ రూ. 393 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పాల రైతుల యూనియన్‌కు కల్పించనున్న రాయితీలను వినియోగించుకోవాలని రైతులను కోరారు. గతంలో లాగానే సమితి పురోభివృద్ధికి రైతులు మరింత తోడ్పాటునందించాలని కోరారు. ఇది ఇలా ఉంటే ఈ నెల 28న నంద్యాలలో 38వ వార్షిక సమావేశం నిర్వహించాలని సమితి భావించింది. అయితే ప్రస్తుతం గణేశ్ ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో సర్వసభ్య సమావేశానికి బందోబస్తు ఏర్పాటు చేయలేమని డెయిరీ అధికారులకు పోలీసుశాఖ నోటిసులను జారీ చేసింది. అదే రోజు కర్నూలులో ఏర్పాటు చేయాలని సమితి భావించింది. అయితే ఆ రోజు కోరం లేకపోవడంఓ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని కర్నూలు నిర్వహించారు.

# లంభోదరా.. వెళ్ళిరావయ్యా

(మొదటి పేజి తరువాయి)



అందరి భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తూ ఈ మధ్యన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మిగనూరు పట్టణం.. అంతా తుంగభద్ర దిగు కాలువలో గణపతి విగ్రహాలనునిమజ్జనం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తుంగభద్ర నది చెరువులలో నిమజ్జనం నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు.. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రాంతాలవారీగా నిమజ్జన ఏర్పాట్లు చేసేందుకు కమిటీలు నిర్వహించి నిమజ్జన వేడుకలు ముందుకు నడిపారు. ఎమ్మిగనూరు పట్టణంలోని శివ సర్కిల్, సూపర్ సర్కిల్లో పెద్ద ఎత్తున బాణాసంచా పేలుళ్ళు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నా యి. పట్టణంలోని విగ్రహాలన్నీ సోమప్ప సర్కిల్ మీదుగా వైయస్సార్ సర్కిల్ ఓం శాంతి సర్కిల్, అన్నమయ్య సర్కిల్ నుండి ఆదోని రోడ్‌లో ఉన్న తుంగభద్ర దిగువ కాలువకు చేరుకున్నాయి. అక్కడ క్రేన్ల సహాయంతో పెద్ద పెద్ద విగ్రహాలను పూజలు చేసి నిమజ్జనం చేశారు. నిమజ్జనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువత పాల్గొన్నారు.

# అట్టహాసంగా విఘ్నేశ్వరులకు వీడ్కోలు

(మొదటి పేజి తరువాయి)


నిమజ్జన వేడుకలను ప్రారంభిస్తున్న ఆర్డిఓ, కమీషనర్, తహాశీల్దార్‌లు

వినాయకుడిని పూజించారు. మూడు రోజుల పాటు విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుడి నిమజ్జన వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా అశేష భక్త జనం మధ్యం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. డ్రమ్స్, వాయిద్యాలు, డిజె సౌండ్లతో నిమజ్జనం కన్నుల పండుగగా సాగింది. నిమజ్జన కార్యక్రమాన్ని అమ్మవారి శాల, తోటగేరిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద ఆర్డిఓ నాగజ్యోతి, కమీషనర్ రమేష్‌బాబు, తహాశీల్దార్ రత్నరాధికలు నిమజ్జన వేడుకలను ప్రారంభించారు. పట్టణంలోని వివిధ కాలనీల, మండలంలోని వివిధ గ్రామాల్లోని వినాయక విగ్రహాలను డ్రమ్స్ మధ్య భక్తులు కోలాహలం చేస్తు నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. వచ్చిన భక్తాదులకు అల్పాహారం అందించగా గణనాథులను తిలకించేందుకు వచ్చిన భక్తులు వినాయక సకల విఘ్నాలను తొలగించాలంటూ వేడుకున్నారు. వినాయకుల నిమజ్జన వేడుకలు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ పోలీసు బందోబస్తు మధ్య కొనసాగింది. ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరుగకుండా డిఎస్పి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో సిఐ, ఎస్ఐలు సిబ్బందితోకలిసికట్టుదిట్టమైన బందోబస్తుఏర్పాటు చేశారు. ఎర్రగూడూరు గ్రామం తెలుగు గంగ కాల్వ వద్ద వినాయకుల నిమజ్జన ఏర్పాట్లను డిఎస్పి రామాంజినాయక్ పరిశీలించి ఎలాంటి సంఘనటలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలను స్వయంగా చేపట్టారు.

# బనగానపల్లెలో మంత్రి బి.సి సుడిగాలి పర్యటన


ఎలక్ట్రికల్ స్థంబాన్ని పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి శుక్రవారంనాడు సుడిగాలి పర్యటన చేశారు. బనగానపల్లెలోని శ్రీ కొట్నాల వెంకటేశ్వర స్వామి దేవాలయ పునఃనిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పాత మార్కెట్ సమీపంలో అండర్ డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు సలహాలను, సూచనలను అందజేశారు. బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన భవన నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

సూర్య
www.suryaa.com



# స్వభాషను ప్రేమిద్దాం.. స్వదేశీ వస్తువులను కొందాం

**– డాక్టర్ గెలివి సహదేవుడు, శ్రీనివాసమూర్తి**



మాట్లాడుతున్న గెలివి సహదేవుడు, శ్రీనివాసమూర్తి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** స్వభాషను ప్రేమిద్దాం.. స్వదేశీ వస్తువులను కొందామని సూరన సారస్వతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ గెలివి సహదేవుడు, సాహితీ స్రవంతి అధ్యక్షుడు శ్రీనివాసమూర్తిలు అన్నారు. శుక్రవారం స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాలలో తెలుగు మాతృభాషా దినోత్సవ కార్యక్రమం రామకృష్ణా విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సూరన సారస్వతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ గెలివి సహదేవుడు, సాహితీ స్రవంతి అధ్యక్షుడు శ్రీనివాసమూర్తిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభాషే మన వ్యక్తిత్వానికి ప్రతిబింబమని, మన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు మాతృభాషే బలమైన పునాది అని అన్నారు. మన తెలుగు భాష ప్రపంచంలో మధురమైన భాషగా గుర్తింపు పొందిందని, ప్రతి విద్యార్థి మాతృభాష పట్ల గౌరవం పెంపొందించుకోవాలని అన్నారు. తెలుగు ఇస్‌ద ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా అందరి చేత ప్రశంసలు పొందినది తెలుగు భాష అని అన్నారు. తెలుగు భాషపై విద్యార్థులకు మమకారం ఉండాలని, ప్రతి విద్యార్థి కనీసం 50 పద్యాలైన కంఠస్థం చేయాలని సూచించారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో ప్రాంతీయ భాషలను అదరించడం భారతదేశంలోని అత్యంత ప్రాచీన మన సంస్కృతం, ప్రాకృతము వంటి భాషలకు పూర్వ వైభవం తీసుకొని వస్తూ, ప్రాంతీయ భాషలను ప్రొత్సహిస్తూ అనేక సంస్కరణలు తీసుకొని వస్తుందని అన్నారు. అనంతరం డాక్టర్ గెలివి సహదేవుడు, శ్రీనివాసమూర్తిలను మెమెంటోలతో, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఆలపించిన తెలుగు పాటు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, మోహన్‌రావు, శ్రీకాంత్, మస్తాన్, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**– కమీషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందడుగులు వేస్తున్నట్లు నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పౌరులు ఎల్ఆర్‌యస్, నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై అర్జీలు సమర్పించారు. పలువురు సందేహాలను వ్యక్తం చేయగా కమీషనర్ నివృత్తి చేశారు. కొన్ని సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతుందని పౌరులు కూడా కమీషనర్ దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులను కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఓపెన్ ఫోరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్రజల్లో తలెత్తుతున్న సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కరించడమే ఈ ఫోరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పౌరులకు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి చెప్పవచ్చు న్నారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రజలు చెప్పాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను వెంటనే ఆదేశిస్తున్నానని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు వేగవంతమైన సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిపిపిబి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**– సెట్కూరు సిఈఓ వేణుగోపాల్**



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** సైబర్ క్రైమ్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సెట్కూరు సిఈఓ కె వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఓర్వకల్లులోని ఆర్‌సి ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైం నేరాలు, మత్తు పదార్థాలు, దుష్పరిణా మాలు మొదలగు అంశాలపై జిల్లా యువజన సంక్షేమ శాఖ-సెట్కూరు వారి ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచం నిరంతరం కొత్త టెక్నాలజీలతో అభివృద్ధి చెందుతూ, డిజిటల్ టెక్నాలజీతో పనిచేసే స్మార్ట్ ఫోన్లు, కంప్యూట ర్లు, ఇంటర్‌నెట్, వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రా గ్రామ్ మొదలగు సోషల్ మీడియాలు మన దైనందిక కార్యక్రమాలలో సాధారణం అయి పోయాయన్నారు. అలాగే ఫోన్‌నెంబర్లను బ్యాంక్ ఖాతాలకు అనుసంధానం చేసుకుని ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు లావా దేవీలు చేస్తూ ప్రతిఒక్కరు సైబర్ ప్రపంచం లో జీవిస్తున్నామన్నారు. ఈ డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి కొంతమంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. బ్యాంకు కెవైసిల పేరుతో ఫోన్లు చేసి, బ్యాంకు అధికారులుగా ఫోన్లు చేయడం బ్యాంకు ఖాతాలలో నగదును తస్కరించడం చేస్తారన్నారు. కావున తెలియని ఫోన్ నెంబర్లను లిఫ్ట్ చేయడం కానీ వాటి నుంచి వచ్చిన లింక్‌లున క్లిక్ చేయరాదని అన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సోమశేఖర్ రెడ్డి, ఓర్వకల్లు ఎంపిడి శ్రీనివాసులు మాట్లాడుతూ అను మానస్పద ఫోన్లు వచ్చినా, నకిలీ ఎస్ఎంఎస్, ఈమెయిల్‌లు వస్తే భయపడకుండా హెల్ప్‌లైన్ 1930, 112కి ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. ప్రిన్సిపల్ గురువయ్య శెట్టి, కళాశాల అధ్యాపకులు, సెట్కూరు సిబ్బంది కళా నిదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్టు



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజశేఖర్ అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రశేకర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సి బెళగల్ మండలం మారందొడ్డి గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి కర్నూలు పట్టణంలో నర్సింగ్ చేస్తూ అదే కాలేజీలో నర్సింగ్ చేస్తున్న ఓ మహిళతో ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఆ మహిళతో సంబంధం పెట్టుకుని పెళ్లి చేసుకోకుండా మోసం చేసిన ఘటనలో బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజశేఖర్‌ను అరెస్టు చేసి మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారు రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు.

# తెలుగు రాష్ట్రంలో తెలుగు భాష ప్రాధాన్యత తగ్గింది



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇంగ్లీష్ మాధ్యమానికి ప్రాచుర్యం పెరిగిందని అదే సమయంలో పాఠశాలలో తెలుగు భాష ప్రాధాన్యత త గ్గడం విచారకరమని పలువురు కవులు అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా టీజీవి కళాక్షేత్రంలో మూడురోజులు ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సాయంత్రం రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య, కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, యాగంటి ఈశ్వర్, సాహితీ సంస్థ నరసం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గండెబోయిన పార్వతిలు సాహితీ వేదికపై గిడుగు రామమూర్తి పంతులు, తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వళన చేశారు. ఈ సందర్భంగా టీజీవి కళాక్షేత్రం తరుపున కవులు, కవయిత్రులను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. కవి సమ్మేళనంలో డా. చిట్యాల దేవేంద్రప్ప, డా. స్వరూప్, డా. దండబోయిన పార్వతి, గద్వాల ఈరన్న, శ్రీనివాసరెడ్డి, సునీత రాణి, లీలావతి, హసీనాబీ, పుణ్యవతి, పార్వతయ, వెంకటేశ్వర్లు, ఆవుల చక్రపాణి అనుభవాలు ధరిత్రి దేవి డాక్టర్ గుబ్బ బాలస్వామి, జి బలరామయ్య కవితలను వినిపించారు.

# ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు



తెలుగుభాషా దినోత్సవం జరుకుంటున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆయా పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలను నిర్వహించారు. అనంతరం తెలుగు భాషా పండితులు గిడుగు వెంకటరామ్మూర్తి, క్రీడా యోధుడు ధ్యాన్‌చంద్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రొత్సాహక బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.



మాట్లాడుతున్న డిఆర్ఓ వెంకట నారాయణమ్మ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలుగు భాష అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషి చేయాలని జిల్లా డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కి.శే గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి వేడుకలు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకట నారాయణమ్మ గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1863 ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు వ్యవహారిక తెలుగుకు నాంది పలికిన మహనీయుడని, తెలుగు భాషా సులభీకరణకు అపూర్వమైన కృషి చేశారని గుర్తు చేశారు. ఆ రోజుల్లో తెలుగులో గద్య రచనలు క్లిష్టంగా ఉండగా, ఆయన ఉద్యమాలు నడిపి భాషను సాధారణ ప్రజలకు చేరువ చేశారన్నారు. తెలుగు భాష మధురమైన భాషగా ప్రపంచంలో ప్రత్యేకత సాధించిందని, గిరిజనుల సవర భాషకు కూడా వ్యాకరణం రచించిన గిడుగు పంతులు సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆలోచనలు, కృషి నేటితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.



తెలుగు, వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** తెలుగు భాషా దినోత్సవాన్ని మరియు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలిమిగుండ్ల వేదికగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సభకు అద్యక్షులుగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కొండప్ప ముఖ్య అతిధిగా వైవిఎస్ నారాయణ రెడ్డి మరియు ఆపస్ సంఘ నంద్యాల జిల్లా అద్యక్షులు ఎం. భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. తెలుగు భాషా గొప్పతనాన్ని గురించి గిడుగు రామ్మూర్తి గురించి వక్తలు ప్రసంగించారు. పాఠశాలల్లో తప్పనిసరిగా తెలుగు మీడియం ప్రవేశపెట్టాలని వక్తలు సూచించారు. తెలుగు భాషకు సేవ చేస్తున్న డి. బాబయ్య , వ్యాయామ ఉపాధ్యాయుని నాగరాణిని ఎపియుఎస్ సంఘం సన్మానించింది. ఈ కార్యక్రమంలో కె.వి రమణయ్య జ్యోతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిరమిడ్ వేసిన విద్యార్థులు

**సంజామలమేజర్,న్యూస్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంజామల నందు జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాష దినోత్సవాన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీ వెంకట రమణా రెడ్డి పర్యవేక్షణలో ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు శ్రీ చంద్రశేఖర్, పాఠశాల వ్యాయామ సంచాలకులు భాషను మరియు కాణాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ సంచాలకులు శ్రీ మౌలాలిని ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించడమైనది. కార్యక్రమంలో క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు మెడల్స్ అందజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా బాలికలు చేసినటువంటి పిరమిడ్ విన్యాసాలు ఆహుతులు అందరిని ఆకర్షించినవి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరమేశ్వర రెడ్డి, అరుణ కుమారి, నాగరాజు, మాధవ, కృష్ణా రెడ్డి, వెంకట రంగన్న మరియు నరసింహ పాల్గొన్నారు.



రవీంద్ర పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర పాఠశాలల్లో శుక్రవారం గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి పుల్లయ్య, అకాడమిక్ అడ్వైజర్ డా. మమతా మోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జి పుల్లయ్య విద్యార్థులతో మాట్లాడుతూ మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మన మూలాలు మరిచిపోకూడదని, మన మాతృభాషను ఎప్పటికీ మరువరాదన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ వంశీధర్, పాఠశాల సమన్వయ కర్తలు హేమలత, చంద్రశేఖర్, స్వాతి, తెలుగు భాష బోధకులు మధు, బాలకృష్ణ, మహేష్, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మెగా డీఎస్సీని దిగ్విజయంగా పూర్తి చేశాం..!

- మాజీ సీఎం జగన్ డీఎస్సీ ఇస్తానని మోసం చేశారు
- టీచర్లకు ఇబ్బంది పెట్టి ధర్నా చేసే పరిస్థితికి తీసుకొచ్చిన వైసీపీ
- 14 ఏళ్ల సీఎం హెూదాలో 13 సార్లు డీఎస్సీ జరిపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది
- ఇంతమందికి అవకాశం కల్పించిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** యువగళం పాదయాత్ర సమయంలో మంత్రి నారా లోకేష్ యువతకు ఇచ్చిన మెగా డీఎస్సీ హామీని కూటమి ప్రభుత్వం 16, 347 అద్భుతమైన డీఎస్సీని దిగ్విజయంగా పూర్తి చేశామని ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం డీఎస్సీకి సమాధి కట్టిందని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ డిఎస్సి అసలు పట్టించుకోకుండా ఒక్క నోటిఫికేషన్ కూడా ప్రకటించడలేదన్నారు. దొడ్డిదారిన యువత బాగు పడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియ ను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనికి వైసిపి పార్టీ ఓర్వలేక బురద చెల్లుతున్నారని మండిపడ్డారు. నాడు నేడులో కేవలం రంగులు పూసి అవినీతి చేసి దండుకున్నారన్నారు. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేసిన వైసిపి 14 నెలల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రక్షాళన చేస్తున్నారన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హెూదాలో 13 సార్లు డీఎస్సీ జరిపి 1 లక్ష 80 వేల 208 పోస్టులను భర్తు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని ఎమ్మెల్యే బీవీ తెలిపారు. కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిం దని, 700 కోయభారతి టీచర్ పోస్టులుభర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. అలాగే ఎమ్మిగనూరు ప్రాంతానికి రైల్వే లైన్ కేంద్ర ప్రభుత్వం డిపిఆర్ సిద్ధం చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వినాయక మండపాన్ని సందర్శించిన ఎంపి నాగరాజు



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విఘ్నేశ్వరుడి కరుణ కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు ఆకాంక్షించారు. నగరంలోని ఎన్ఆర్ పేటలో శేషయ్య సాయి కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఎంపి గణపతికి హారతినిచ్చి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఎంపి నాగరాజును సత్కరించారు.

## ధ్యాన్ చంద్ స్ఫూర్తిగా క్రీడల్లో రాణించాలి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** హాకీ మాంత్రి కుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడారంగంలో రాణించాలని కర్నూలు జిల్లా ఒల ంపిక్ సంఘం సిఈఓ పి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్ చంద్ కాంస్య విగ్రహానికి జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి విజయ్ కుమార్, డిఎస్‌డిఓ భూపతిరావు, ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. ధ్యాన్‌చంద్ దేశం గర్వించదగ్గ క్రీడాకారుడని అన్నారు. హిట్లర్ సైతం ధ్యాన్‌చంద్ ఆటను మెచ్చి ఆయన ప్రదర్శించిన ఆట తీరుని కొనియాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి పి సునీల్ కుమార్, ఒలంపిక్ సంఘం సభ్యులు సహాయక కార్యదర్శి డాక్టర్ రుద్రా రెడ్డి, అవినాష్ శెట్టి, తైక్వాండో సతీష్, ఉష శ్రీనివాసులు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## 4న ప్రథమ నందీశ్వర దేవస్థానంలోని కళ్యాణ మండపం లీజుకు బహిరంగ వేలం



మాట్లాడుతున్న రామానుజన్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానంలోని కళ్యాణ మండపం లీజుకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం వీఎల్ఎన్ రామానుజన్ శుక్రవారం తెలిపారు. ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం ఆవరణంలో ఉన్న వైఎస్సార్ కళ్యాణ మండపంను ఈనెల 23న స్వాధీనం చేసుకున్నామని అన్నారు. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 4న కళ్యాణ మండపం మూడు సంవత్సరాల లీజుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నామని అన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.లక్ష డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని అన్నారు. వేలం పాటలో దక్కించుకున్న వారు కట్టిన రూ.లక్ష మూడేళ్ళ తరువాత ఇస్తామన్నారు. దేవస్థానం ఆవరణంలో ఉన్న రెండు రూముల వేలం పాటలు నిర్వహిస్తున్నామని, వేలం పాటలో పాల్గొనేవారు రూ.50 వేల డిపాజిట్ చేసి వేలం పాటల్లో పాల్గొనాలన్నారు. ఈ రూమ్‌లలో సప్లయర్, లైటింగ్, ఫ్లవర్ డెకరేషన్‌లు కళ్యాణ మండపంలో జరిగే పెళ్ళిళ్ళకు సప్లై చేసుకోవచ్చన్నారు. కళ్యాణ మండపం లీజు దక్కించుకున్న వారు కరెంట్ చార్జీలు, మున్సిపల్ ట్యాక్స్, తదితర ట్యాక్స్‌లు లీజు దక్కించుకున్నవారే చెల్లించుకోవాలన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 4 వ తేదీ ఉదయం 10 లోపు సీల్ట్ కొటేషన్ వేయవచ్చన్నారు. దేవస్థానం అభివృద్ధికి దాతలు సహకరించాలని, దాతల సహకారంతో ప్రస్తుతం 5 రూములు నిర్మించడం జరిగిందని అన్నారు. వేలం పాటలు పూర్తైన తరువాత వైఎస్సార్ కళ్యాణ మండపం పేరు మార్చి ప్రథమనందీశ్వర స్వామి కళ్యాణ మండపంగా పేరు మారుస్తామని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాత దాత మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి పేరు అలాగే ఉంటుందని, దేవస్థానం అభివృద్ధికి అందరి సహాయ, సహకారాలు అవసరమని తెలిపారు.

## శిశు సంరక్షణ పై అవగాహన సదస్సు




**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు నవజాత శిశు సంరక్షణపై అవగాహన కార్యక్రమం హిమాలయ వెల్నెస్ కంపెనీ వారి ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి శాంతికళలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నవజాత శిశు సంరక్షణలో నర్సింట్ టూటస్ ఫిమేల్, మెయిల్ ట్రైనింగ్, సిబ్బంది ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోమి మేడ్ వైజరీ సొసైటీ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ప్రతినిధి ప్రకాషమ్మ, పీడియాట్రిక్ హెచ్‌ఓడి డా. విజయానంద్‌బాబు, గైనిక్ హెచ్‌ఓడి డా. సావిత్రి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ డా. మంజుల రాణి, నర్సింగ్ కళాశాల టూటర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యకు వీడ్కోలు



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాలలో కొలువుధీరిన శ్రీ గణేష్ విగ్రహలను శుక్రవారం వైభవంగా నిమజ్జనం చేశారు. మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో పురవీధుల గుండా కొలువుధీరిన పార్వతి పుత్రులను శుక్రవారం రాత్రి హంద్రీ నివా కాల్వలో నిమజ్జనం నిర్వహించారు. అంతకు ముందుగా మూడు రోజుల పాటు పూజలు అందుకున్న లంబోదరున్ని భారీగా ఊరేగించారు. భక్తాదులు పెద్దఎత్తున పాల్గొని విఘ్న వినాయకులను నిమజ్జన కార్యక్రమం వైభవంగా చేశారు. మండల పరిధిలోని గ్రామలలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎస్సై జి. కృష్ణమూర్తి తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.



**మంత్రాలయం, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మంత్రాలయంలో చిలకలడోన, రచ్చుమర్రి, మాలపల్లి, బూదూరు, సుగూరు, వగరూరు, మాధవరం, బసాపురం, తిమ్మాపురం గ్రామాల్లో వినాయక నిమజ్జన సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం వినాయక నిమజ్జనం పురస్కరించుకొని మతాలకతీతంగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలో వాడవాడలా, గ్రామాల్లోని ప్రతి వీధిలో చాలచోట్ల గణేష్ ప్రతిమలు నిమజ్జనంకు బయల్దేరాయి. గ్రామాల్లో మండపాల వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. మూడురోజులు వివిధ మండపాల్లో బొజ్జ గణపయ్యకు మండపం నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేపట్టారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఏటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్.ఐ శివాంజల్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**
సి.బెళగల్ మండలంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర కన్నుల పన్నుల పండుగగా సాగింది. మండలంలో శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్బంగా ఆయా గ్రామాల ప్రజలు భక్తులు వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం నుండే స్వామివారికి భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు చెలించుకున్నారు. అనంతరం బాలికల కొలహాటం,ఉట్టికోట్టే కార్యక్రమ సమయంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సంబరాలను తిలకించారు.బెళగల్, బ్రాహ్మణ దొడ్డి, కంబదహల్,పోలకల్ గ్రామాలలో రికార్డు స్తాయిలో లడ్డు భక్తులు వేలంలో దక్కించుకున్నారు. అనంతరం గణేశుడు భక్తులను ప్రజలను, గ్రామాలను దివిస్తూ మండపాలను వదలి భారీ జనసంద్రం మధ్య వందలాది వినాయక విగ్రహాలను నదిలో, చెరువులో, వంకలలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎక్కడ అవాంఛనియా ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తూ నిర్వహించారు.

సూర్య



# ఓ బొజ్జ గణపయ్యా..వెళ్లి రావయ్యా..!

## – కనుల పండువగా లంభోదరుడి శోభాయాత్ర – ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం



**దేవనకొండ మేజర్ న్యూస్ :** ఆది దేవుడు వినా యకుని నిమజ్జనం శుక్రవారం దేవనకొండ మండలంలో భక్తాధుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిసింది.మండల కేంద్ర్రమైన దేవనకొం డతో పాటు తెర్నేకల్,పి.కోటకొండ,నల్లచె లిమిల. కుంకనూరు,నేలతలమర్రి, కప్పట్రా ళ్లతో పాటు పలు గ్రామాలలో భక్తులు మండ పాలను ఏర్పాటు చేసి గత మూడు రోజులుగా ప్రత్యే పూజలు చేసుకున్నారు .దీంతో శక్రవా రం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా వినాయకున్ని పుర వీధుల గూండా డ్రమ్ము,తప్పెట్ల నడుమ నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.ముఖ్యంగా కొందరు యువత దేవున్ని అడ్డం పెట్టుకొని ఒక వైపు భక్తి చాటుతూనే మరో వైపు మధ్యం సేవిస్తూ వింత చేష్ఠలతో ప్రవర్తించా రు.నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటణలు చోటుచేసుకోకుండా స్థానిక సిఐ వంశీనాథ్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఎటుచూసినా ఉత్సవ శోభ.. ఎక్కడ విన్నా గణపతి నామస్మరణ..కోలాటాలు..డిజే పాటలు..బ్యాండ్ చప్పుళ్లు..తీన్మార్ స్టెప్పుల నడుమ.. లంభోధరుడిని నిమజ్జన శోభయాత్రలు అట్టహాసంగా సాగాయి. మూడురోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులను శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించి వాహనాలపై భక్తిశ్రద్దలతో తరలించి గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని లొద్దిపల్లె, నన్నూరు, మీదివేముల, బైరాపురం, పాలకొలను, పూడిచెర్ల, ఎన్ కొంతలపాడు, కన్నమడకల, కొమరోలు, గుట్టపాడు, పాలకొలను, శకునాలా, తిప్పయపల్లె గ్రామాలలో లంభోధరుడి నిమజ్జన శోభయాత్రలు కన్నులపండుగగా సాగాయి. మండల వ్యాప్తంగా శోభయాత్ర అంబరాన్ని అంటింది. గల్లి గల్లీలో జై గణేష్ మహారాజ్‌కి జై అనే నినాదాలు హోరెత్తాయి. గణనాథులను చూడడానికి తరలివచ్చిన ప్రజలతో గ్రామాల్లో పురవీధులు కిక్కిరిసిపోయాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సునీల్ కుమార్ వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో గణేష్ నిమజ్జన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని మండలంలో ఏర్పాటు చేసిన గణనాదులకు ఘన వీడ్కోలు పలికారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసుకున్న వినాయక మండపాల వద్ద శుక్రవారం ఉదయం నుంచి సందడి చేసుకుంటూ మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం సమయంలో గణనాదులను వాహనాలపై కొలువు తీర్చుకొని సంబరాలు చేసుకుంటూ గణపయ్యకు ఘన వీడ్కోలు పలికారు. మహానంది సమీపంలో అయ్యన్ననగర్, గాజులపల్లె సమీపంలోని తెలుగుగంగ ప్రధాన కాలువ వద్ద నిమజ్జన ఘాట్‌లను ఏర్పాటు చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

**అధికారుల ప్రత్యేక పూజలు :** మహానంది సమీపంలోని తెలుగుగంగ ప్రధాన కాలువ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లును చేశారు. శుక్రవారం మండల తహసీల్దార్ రమాదేవి, ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, విద్యుత్ ఏఈ ప్రభాకర్‌రెడ్డి, ఏవో నాగేశ్వరరెడ్డిలచే అర్చకులు మణికంఠ శర్మ ఘాట్ వద్ద కొలువైన వినాయకుడికి విశేష పూజలను నిర్వహించారు. గంగాదేవికి ప్రత్యేక హారతులు ఇచ్చి పూజలను నిర్వహించారు.

**ఫోటా పోటీగా లడ్డూ వేలాలు :** వినాకుడి విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన లడ్డూలను పోటా పోటీగా వేలాలు పాడారు. అత్యధికంగా గాజులపల్లె గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ నారాయణరెడ్డి రూ.51 వేలకు దక్కించుకున్నారు. ఆయా గ్రామాలలో పోటా పోటీగా లడ్డూ వేలాలను పాడుకున్నారు.



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వినాయక చవితిని పురష్కరించుకొని విశేష పూజలు అందుకొని కొలువు తీరిన గణనాదులు మూడు రోజులు అంగరంగ వైభవంగా మండపాల వద్ద భక్తులతో మూడు రోజులు ప్రత్యేక పూజలు అందుకొని తల్లి అయిన గంగమ్మ ఒడిలో నిమజ్జనం కొరకు శుక్రవారం తరలిపోవడానికి సిద్ధమ య్యారు. లంభోధరుడిని తరలించడానికి అన్ని గ్రామాల లోని మండపాల వద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాయకర్పూరం సమర్పించి భక్తులందరికీ నైవేద్యం వడ్డించి అనంతరం ప్రత్యేకంగా బొజ్జ గణపతయ్యను అలంకరించి ట్రాక్టర్లపై ఎక్కించి రంగులు చల్లుకుంటూ డ్రమ్స్ వాయిద్యాలతో, మేళతాళాలతో గంగమ్మ ఒడిలో చేరడానికి నిమజ్జనానికి తరలి వెళ్ళారు. నిమజ్జనానికి వెళ్తున్న గణనాదుడి వెంట ఏలాంటి అవాంఛనీయ సంఘటనకు జరగకుండా ప్రతి గ్రామంలో పోలీస్ బందోబస్తును జూపాడుబంగ్లా ఎస్ఐ మల్లికార్జున పర్యవేక్షించారు. భాస్కరాపురం కేసీకెనాల్ బ్రిడ్జి వద్ద, జూపాడుబంగ్లా కేసీకెనాల్ బ్రిడ్జి, తరిగోపుల కేసీకెనాల్ బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



**కోసిగి మేజర్ న్యూస్ :** కోసిగి మండలంలో గణేష్ నిమ జ్జనం ప్రశాంతంగా ముగిసింది. వినాయక చవితి సంద ర్భంగా మండలంలో అన్ని గ్రామాలలోను, వార్డలల్లో, వీధుల్లో వినాయకుణ్ణి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మూరుడురోజులపాటు పూజ కార్యక్రమాలను చేపట్టి శుక్రవారం నిమజ్జనోత్సవంను చేపట్టడం జరిగింది. శ్రీరేణుక యల్లమ్మ గుడిదగ్గర, కమ్మరిగేరి, పంచాయితీ కా ర్యాలయం ఎదురుగా, మార్కేండేయగుడి, రామప్పనగర్, వడ్డేగేరి, మాజీ జడ్పిటిడి దళవాయి మంగమ్మ ఇంటిదగ్గర, 1వ వార్డు, కడాపాళెం మారెమ్మగుడితోపాటు అన్ని గ్రా మాలలో దాదాపుగా నిమజ్జనోత్సవం చేపట్టారు. 5వరోజు దొర్లజిన్నా దగ్గర, ఉరుకుందరోడ్డు కాలనీ, గీతామందిరం, వైయస్‌ఆర్ సర్కిల్‌తో, శ్రీరామటాకీస్‌తోపాటు మరికొ న్నిచోట్ల 5రోజులపాటు నిమజ్జనోత్సవాన్ని చేపడుతారు. అలాగే అన్ని వినాయక విగ్రహాల ప్రతిష్ట దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ ఉత్సవాల్లో మాజీ జడ్పిటిసి మంగమ్మ పాల్గొని యువతీ–యువకులతో నృత్యాలు చేపట్టారు. సిఐ మంజునాథ్, యస్ఐ హనుమం తరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించడం జరిగింది. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగింది.



**నిమజ్జనం వేడుకల్లో డిఎస్పి రామాంజి నాయక్**

**పాములపాడు మేజర్ న్యూస్:** వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను మూడు రోజుల ప్రత్యేక పూజలు నిర్వహించారు వినాయక కమిటీ సభ్యులు మండపాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. స్వామివారికి శుక్రవారం ప్రత్యేకపూజల అనంతరం నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమంతో ఏర్పాటు చేసిన డీజేలు, సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు. లడ్డూ పాటలు నిర్వహించి లడ్డు దక్కించుకున్న వారిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు శుక్రవారం నిమజ్జన కార్యక్రమం లో ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ బాబు మండలంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు ఎర్రగుడూరు సమీపంలోని తెలుగు గంగ నిమజ్జనం తీరును శుక్రవారం డిఎస్పి పరిశీలించారు ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** జై బోలో గణే శ్ మహారాజ్‌కు జై అంటూ, బై బై గణేశ్ నినాదంతో మారుమ్రోగింది. మూ డురోజులు గణేశ్ చతుర్ధశి సందర్భంగా ఆయా గ్రామా ల్లోని, మండలంలో వాడవాడలా, వీధి వీధినా కొలువైన గణనాథులకు భక్తీశ్రద్ధలతో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి గణ నాథులకు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు, నైవేద్యాలు సమర్పించేవారు. వినాయ కునికి ఇష్టమైన నైవేద్యం సమర్పించి, రాత్రి సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఇందిరానగర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా మండల పాల వద్ద గణేష్ లడ్డును రూ.36వేలకు వేలం పాట దక్కించుకోగా, కలశాన్ని రూ.35వేలకు వీరేష్ అనే యువకుడు వేలం పాటలో దక్కించుకున్నాడు. అనంతరం చెరువు వద్ద వినాయకులకు పూజలు చేసి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం సందర్భంగా ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగం డ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినా యక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు, యువకులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం సాయంత్రం గోనెగండ్లలో వీరశైవమఠం పీఠాధిపతి శివయ్యస్వామి శాంతికపోతం పావురమును ఎగురవేసి నిమజ్జన కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని వినాయక భక్తు బృంధం సభ్యులు నిమజ్జనం కోసం వినాయక విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. పలు వినాయక మండలపాల దగ్గర స్వామి వారి ప్రసాదంను వేలం పాట నిర్వహించారు. అంతకు ముందు వీవర్స్ కాలనీ మెయిన్ బజార్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండలి దగ్గర స్వామి వారి ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్ల లోని సంతమార్కెట్, బీసీకాలనీ, శివాలయం వీది, మెయిన్బజార్, లక్ష్మీపేట, నాయిబ్ర హ్మణ కాలనీ, కురువ వీది, రజక వీది, చింతలాముని స్వామి దేవాలయం దగ్గరి స్వామి వారు, వీవర్స్ కాలనీ లో ఎర్పాటు చేసిన విగ్రహాలను గణపతి బప్పా మోరి యా అంటు నినాదాలు చేస్తు ఊరేగించారు. గాజుల దిన్నె ప్రాజెక్టులో నివ జ్జనం చేశారు. రాత్రి పది గంట ల వరకు నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ విజయ భాస్కర్, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** గత మూడు రోజులుగా భక్తుల పూజలందుకున్న గణనాదుడు గంగా మాత ఒడిలో సేదతీరడానికి శుక్రవారం బయలుదేరాడు. మండల కేంద్రంలో 11 చోట్ల మండల వ్యాప్తంగా 21 గ్రామాల్లో 65 వినాయక విగ్రహాలను నెలకొల్పి మూడు రోజుల పాటు గణనాదులకు స్వామివారికి ఇష్టమైన కుడుములు, ఉండ్రాళ్లు, చెరకు గడలు, 21 రకాల పత్రాలతో వివిధ రకాల ఫలహారాలను నైవేద్యంగా సమర్పించారు. మూడు రోజుల పాటు ఉత్సవ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, పాటల పోటీలు, ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. పడిగెపాడు గ్రామంలో కాళీకా మాత వేషధారణలో కళాకారులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో గ్రామానికి చెందిన మైలారు శ్రీరాములు రూ.30 వేలకు దక్కించుకున్నారు. మండలంలోని నదీ పరివాహక 16 గ్రామాలలో కొలువుతీరిన గణనాదులకు రూపనగుడి గ్రామం వద్ద ఉన్న కుందూ నదిలో శుక్రవారం సాయంత్రం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉయ్యాలవాడ ఎస్ఐ రామిరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఘనంగా క్రీడా దినోత్సవం,తెలుగు భాషాదినోత్సవం



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు జీవయ్య ఆధ్వర్యంలో ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం మరియు గిడుగు రామమూర్తి జన్మదిన సందర్భంగా తెలుగు దినోత్సవం ఘనంగా నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగావిద్యార్థులకుక్రీడా పోటీలు, వ్యాసరచనపోటీలు,వృక్తత్వపు పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జీవయ్య అధ్యక్షతన వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక శారీరక అభివృద్ధికి అవసరమని,క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మాతృ భాష దినోత్సవం సందర్భంగా ప్రతి వ్యక్తి చిన్నతనం నుండే మాతృ భాషలో ప్రావీణ్యాన్ని సాధించాలనివిద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులకు మరియు 10వ తరగతి విద్యార్థులకు మధ్య జరిగిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టియు)తరపున మెమంటోలను అందజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఐడి కృష్ణశాస్త్రి, సీనియర్ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి ఆశాజ్యోతి మరియు నారాయణమూర్తి, శివశంకర్, రవి ప్రకాష్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి ఉస్మాను, జయన్న సురేష్ అప్ప, దస్తగిరి, ఎస్తేరు ఫ్లోరెన్స్, కళ్యాణి దేవమని, చంద్రమోహన్ రాజు, ఐ బాబు, చంద్రమోహన్, నిరంజన్ వెంకటేశ్వర్లు మహేంద్ర బసవరాజు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గురురాజా స్కూల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని గురురాజ స్కూల్లో వ్యవహారిక భాషా పితామహుడు తెలుగు ఉద్దండ పండితుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి వందన సమర్పణ గావించారు .తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని అంతర్ పాఠశాలలో భాగంగా విద్యార్థుల్లో భాష సాహిత్య విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి కవితా రచన, కథారచన, లేఖ రచన, పద్య పఠనం పోటీలను నిర్వహించడమైనది. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు జ్ఞాన భాండాగారానికి నిలయమైన ప్రథమ బహుమతిగా రామాయణం, ద్వితీయ బహుమతిగా భారతం,, తృతీయ బహుమతిగా భాగవతం ప్రత్యేక బహుమతిగా పంచతంత్రం, వ్యాస చంద్రిక వంటి పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల వేమన సుమతి తెలుగు బాల తెలుగు పూల శతకం వంటి పద్య పఠనం, కవితా గానం ఆకట్టుకున్నాయి . ఈ సందర్భంగా విజేతలను అభినందిస్తూ బాల్య దశ నుండి చిన్నారులు మాతృభాషలో చక్కని విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సంపూర్ణ వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటారని తెలియజేస్తూ విద్యార్థులు విజయాలను ప్రశంసించారు కార్యక్రమంలో తెలుగు పండితుడు వీరయ్య బృందం పాల్గొన్నారు.

# జీఎస్టీ సజావుగా చెల్లించేలా సమన్వయంతో పని చేయండి

**అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జీఎస్టీ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని అధికారులను ఆదేశించారు. రిజిస్టర్ చేసుకోకుండా వ్యాపారాలు చేసేవారు,కాంట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించి జిఎస్టి పన్ను చెల్లించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ డిపార్ట్మెంట్, ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, ఆర్టీసీ, మున్సిపల్ కార్పొరేషన్, అలాగే ఇంజనీరింగ్ శాఖలు ఆయా శాఖలకు సంబంధించిన జిఎస్టి పన్ను సక్రమంగా చెల్లించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థలు, ఔట్సోర్సింగ్, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ నీరజ,అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, డిప్యూటీ కమిషనర్ మురళీమోహన్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డ్వామా పిడి వెంకట రమణయ్య, డి టి సి శాంతకుమారి,డి డి మైన్స్ రవిచంద్ర, పిఆర్ఎస్ఈ మద్దన్న, ఎల్ డి ఎం రామచంద్ర రావు, కర్నూల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, ఆదోని మున్సిపల్ కమిషనర్, వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



వినాయక విగ్రహాన్ని దర్శించుకున్న వైసీపీ నాయకులు

**గూడూరు మేజర్న్యూస్ :**వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎన్అస్లాం పేర్కొన్నారు. శుక్రవారం కుర్ని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పూజ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను కులమతాలకు అతీతంగాప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నిమజ్జనం సమయంలో వినాయక ఉత్సవ కమిటీ ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న కౌన్సిలర్ ఖలీల్ భాష వైకాపా నాయకులుపత్తి రంగడు, కొండగిరి గిడ్డయ్య,చికెన్ వలి, టీవీ ఈశ్వర్,కే శ్రీనివాసులు,సింగనగిరి శీలన్న, బోజుగు సుధాకర్,కుర్ని సంఘం నాయకులు చంద్రశేఖర్, జి నాగభూషణం, శంకరప్ప, రామకృష్ణ బాలస్వామి చిన్న నాగరాజు, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, సూరి,పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన గణేష్ నిమజ్జనం




**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** కర్నూలు జిల్లాలో మూడోరోజు వినాయక నిమజ్జన వేడుకలు బందోబస్తు మధ్య ప్రశాంతంగా కొనసాగినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఓ ప్రకటనలోతెలిపారు. జిల్లావ్యాప్తంగా2757విగ్రహాలు కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ డివిజన్లలో కర్నూలు 612, ఆదోని 143, ఎమ్మిగనూరు 832, పత్తికొండ 1170 విగ్రహాలు నిమజ్జనం జరిగాయని తెలిపారు. సిబ్బంది పటిష్ట బందోబస్తు చేపట్టడంతోప్రశాంతంగానిమజ్జనకార్యక్రమాలు జరిగాయన్నారు. ఐదు,తొమ్మిదిరోజుల్లోజరిగే వినాయకనిమజ్జనంలోకూడా ప్రజలు సహకరించాలన్నారు. మండపాలలో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో వర్షం కురిస్తే విద్యుత్ తీగల దగ్గర ఎటువంటి ప్రమాదం జరుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలం నగళ్ళపాడులోని మంథాల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి1 అనురాధ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ రికార్డ్స్ లనుపరిశీలించిసంతృప్తి వ్యక్తము చేశారు. విద్యార్థులతో పాఠ్యపుస్తకాలను చదివించింది. విద్యార్థుల్లో విద్యా సామర్థ్య గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు చక్కని విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రధానోపాధ్యాయుడు పిఎస్ దావూద్ ఉన్నారు.

# విగ్రహ దాత ఆనంద్ కుమార్-ఎప్పుడు ప్రజాసేవకే



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలో గణేశ్విగ్రహాన్నిప్రతిష్టించినవేల్పుల ఆనంద్ కుమార్ ప్రజాసేవకుడిగా నిలుస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఆయన, ఈసారి కొత్తపల్లి పాములపాడు మండలాలలో ఏకంగా ఒక్కొక్క విగ్రహం 20,000 విలువచేసే 10గణేశ్విగ్రహాలను కొనివ్వడంజరిగింది. గ్రామ ప్రజలప్రశంసలు అందుకున్నారు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ “సమాజానికి ఉపయోగపడే ప్రతి పని ప్రజాసేవే. పండుగలు, ఉత్సవాలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరికి తోడుగా ఉండటం ఆనందంగా ఉంటుంది” అని తెలిపారు. గ్రామస్థులు ఆయన సేవా తత్వాన్ని అభినందిస్తూ, ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా పొగడ్తలు కురిపించారు. శుక్రవారం పాములపాడు మండలం పరిధిలోని నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్నారు ఆయన వెంట గట్టు శంకర్ గౌడ్,, ఎల్లగౌడ్, వినోద్,కుమార్,మల్లయ్య, రమేష్,దినేష్,మేకల సుధాకర్, అంకన్న, రామకృష్ణ రవి, శంకర్ గౌడ్, వేల్పుల రాజేష్, మురళీమోహన్ గౌడ్, మణికుమార్, స్వాములు, ఉన్నారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా గణపతి హోమం



**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :**పట్టణంలోని పాముల వీరన్న వీధిలో శ్రీ అభయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గణేష్ విగ్రహం వద్ద శుక్రవారం మహా గణపతి హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ, వీధి ప్రజలు, యువకులు గణపతి హోమం జరిపారు. వేద పండితులు కనక వీటి జగన్మోహన్ శర్మ పర్యవేక్షణలో అర్చకులు గణపతి హోమం, నవగ్రహ హోమాలను నిర్వహించారు. పూజలో పాల్గొన్న ఉభయ దారులకు శ్రీ గణపతి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పౌర సరఫరాల గోదాం పాయింట్ తనిఖీ



ఆదోనిలో గోదాంను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణంలోని పౌర సరఫరాల గోదాంను శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గోదాంలోని రేషన్ నిల్వలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమయానికి సరుకులను రేషన్ షాపులకు సరఫరా చేయాలని సంబంధింత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత సమయానికి కార్డు లబ్ధిదారులకు రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఉప తహసీల్దార్ రవీంద్రరెడ్డి,పౌర సరఫరాల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని చదును చేయించిన బి.సి రాజారెడ్డి

**– హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు**



పాఠశాల ప్రాంగణాన్ని చదును చేయిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** వర్షాలకు బురదమయంగా మారి నడవడానికి ఇబ్బందిగా ఉన్న బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం మొత్తాన్ని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి సొంత ఖర్చులతో చదును చేయించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాఠశాల ప్రాంగణం బురదమయం కావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు నడవడానికి కూడా ఇబ్బందిగా మారింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఎన్.సి.సి చీఫ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సమస్యను బి.సి రాజారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సొంత ఖర్చులతో హెవీ వైబ్రేటర్ రోలర్ తెప్పించి పాఠశాల ప్రాంగణం మొత్తం చదును చేయించారు. పాఠశాల ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడంతో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అధ్యాపక బృందం బి.సి రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయండి



**బనగానపల్లెరూరల్మేజర్,న్యూస్ః** మహమ్మద్ ప్రవక్త సొల్లెల్లాహు అలైహి వా సల్లాం 1500 పుట్టినరోజును పురస్కరించుకొని బనగానపల్లె పట్టణంలోని కర్నూలు రహదారిలో ఉన్న సాహెబ్ మసీదు వద్ద మత గురువైన సయ్యద్ ముఖ్తి అబ్దుల్ సాహెబ్, జెండావాలే సాహెబ్ ఆధ్వర్యంలో వచ్చే మిలాద్ ఉన్ నబి పండగను పురస్కరించుకొని పట్టణ ముస్లీం సోదరులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ సాహెబ్ మాట్లాడుతూ గత కొన్ని వందల సంవత్సరాల నుంచి మన పూర్వీకులు చేసుకుంటూ వస్తున్న ఆనవాయితీ ఈ పండుగ ర్యాలీ అని ఈ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకొని ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది కలగజేయకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నదే ప్రవక్త నిర్మించిన గుణం అని అన్నారు. బనగానపల్లె అంటేనే కులమతాలకు అతీతంగా జరుపుకోవడం జరుగుతుందని అదేరోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పట్టణ ముస్లీం సోదరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాల్గొనాలన్నారు.

సూర్య www.suryaa.com



# రూ.కోటి పలికిన ఆస్పరి మార్కెట్

- హోరాహోరీగా కొనసాగిన వేలం పాట
- ప్రారంభంరోజే 50శాతం చెల్లించాలి...

**ఆలూరు,ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఆస్పరి మేజర్ పంచాయతీ దినసరి కూరగాయల మార్కెట్ వేలం ఎప్పుడు లేనివిధంగా రూ.కోటి వేలం పాట పలికింది. శుక్రవారం ఆస్పరి పాత పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాధమ్మ, ఎంపిడిఓ గీతావాణి, ఈఓఆర్‌డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో 9మంది పాటదారులు పాల్గొన్నారు. ఈ వేలం పాట 75 శాతం పంచాయతీకి, 25శాతం గ్రామాభివృద్ధికి ఇవ్వాలన్న నిబంధన ఉన్న గత సంవత్సరం పాడిన పాటలో 20శాతం నిధులు కూడ గ్రామ పంచాయతీకి చెల్లించారు. ఈ నిధులు ఏలా గ్రామ పంచాయతీలో జమ చేసుకుంటారని గ్రామస్థులు, సర్పంచ్ అధికారులను నిలదీశారు. రూ.16, 50,000/-లు గ్రామాభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేయడంతో, ఆ నిధులను ఎక్కడ ఖర్చు చేయమని, గ్రామ పంచాయతీ తరఫున మార్కెట్ స్థలం కోసం కొనుగోలుకు ఖర్చు చేస్తామని హామీ ఇవ్వడంతో సమస్య సర్దుమునిగింది. దీంతో హోరాహోరీగా వేలం పాట కొనసాగడంతో ఆస్పరి గ్రామానికి చెందిన మహబూబ్ అనే వ్యక్తి రూ.కోటితో మార్కెట్‌ను దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా సర్పంచ్, సెక్రటరీ మాట్లాడుతూ, మార్కెట్ ప్రారంభించేరోజే వేలం పాటలో పాడిన 50శాతం నిధులు తప్పనిసరిగా పంచాయతీకి చెల్లించి మార్కెట్ ప్రారంభించుకోవాలన్నారు. పంచాయతీ నిధులు చె ల్లించకుండా మార్కెట్‌ను ప్రారంభిస్తే మార్కెట్ వేలం పాటను రద్దు చేసి తిరిగి కూరగాయల వేలం పాట నిర్వహిస్తామన్నారు. అలా కాకుండా గ్రామ పంచాయతీకి వ్యతిరేకంగా చేపడితే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ వేలం పాటలో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ గంగాధర్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తిమ్మన్న, కృష్ణయాదవ్, సంజన్న, లక్ష్మీ నారాయణ, అరవింద్, రాఘవేంద్ర యాదవ్, హంపయ్య, వీరేష్ , యాగంటి కృష్ణ, రంగనాథ్, మహానంది, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పంటల వారిగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయాలి




**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేసి రైతుల ఆదాయం పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 28మాత్రమే సంఘాలు ఉన్నాయని ఈ సంఖ్య పెరగాలని సూచించారు. పంటల వారిగా సంఘాలను ఏర్పాటు చేస్తే మార్కెట్ సులభం అవుతుందని, చిరుధాన్యాలు, సేంద్రీయ పంటలు, టమోటా, ఉల్లి వంటి పంటలకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో ఒక సంఘం ఏర్పాటు చేసి వారికి శీతల గదులు ఇస్తే నిల్వ చేసిన కూరగాయలను ప్రభుత్వ వసతి గృహాలకు సరఫరా చేయవచ్చని చెప్పారు. ఈ అంశంపై సంక్షేమ శాఖ అధికారులతో చర్చించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి, ప్రధాన బ్యాంకు అధికారి రామచంద్రరావు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన పొలాన్ని కబ్జా చేసేందుకు
# కురువ మహాలక్ష్మి కుట్ర

- రాజకీయ రంగు పులిమి లబ్ధి పొందేందుకు ప్రయత్నం
- శిరువెళ్ల ఘటనకు ఎమ్మెల్యే అఖిలప్రియకు సంబంధం లేదు
- పాత్రికేయులు నిజానిజాలు తెలుసుకోవడం వారి బాధ్యత
- ఆళ్లగడ్డ నియోజకవర్గంలో దౌర్జన్యాలను ఎమ్మెల్యే సహించరు
- పాత్రికేయుల సమావేశంలో శిరువెళ్ల రైతు ఉల్లి నగేష్



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న ఉల్లి నగేష్



ఉల్లి నగేష్‌కు జారీ అయిన పాస్ పుస్తకం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** శిరువెళ్ల మండల కేంద్రంలో రూ. లక్ష పెట్టి తాను కొలుగోలు చేసిన పొలాన్ని కబ్జా చేసేందుకు శిరువెళ్లకు చెందిన కురవ మహలక్ష్మి కుట్ర పన్నుతోందని శిరువెళ్ల రైతు ఉల్లి నగేష్ ఆరోపించారు. తాను కొనుగోలు చేసి అనుభవంలో ఉన్న పొలాన్ని అక్రమంగా దక్కించుకొనేందుకు రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేసిందని ధ్వజమెత్తారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అఖిలప్రియ దౌర్జన్యాలను సహించరన్నారు. శిరువెళ్లలో జరిగిన ఘటనకు ఎమ్మెల్యేకు ఏలాంటి సంబంధం లేదన్నారు. నంద్యాలలోని నగేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గత 20 ఏళ్లుగా శిరువెళ్లలో వ్యవసాయంతో పాటు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాను. కురువ మహాలక్ష్మి, పక్కీరయ్య దంపతులు తమ కుమార్తె వివాహ సమయంలో వారి పొలాన్ని అమ్మారన్నారు. పొలానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, పాస్‌పుస్తకాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. తాను అబ్రహం అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చానని, ఇప్పటివరకు ఆయన సాగు చేసుకుంటున్నారన్నారు. మూడు రోజుల క్రి తం ఆమెపై తాను దాడి చేసినట్లు చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. కురవ మహాలక్ష్మి తనకు వరుసకు కుమారుడైన ఉల్లి సురేంద్రపై హత్యాయత్నానికి పాల్పడిందన్నారు. తాము ఎక్కడ పోలీసు కేసు పెడతామేమోనని గ్రహించి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి తనపై అసత్య ఆరోపణలు చేసిందన్నారు. మహాలక్ష్మి తనకు ఆయకపు రిజిస్టర్ చేసిందని చెప్పడం అవాస్తవమన్నారు. తన వద్ద అప్పు చేసి రెండున్నర సంవత్సరాలు వడ్డీ చెల్లించానని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు ఏమైనా ఉంటే మీడియా ముందు బయటపెట్టాలని కోరారు. మూడు రోజుల క్రితం జరిగిన ఘటనపై తాము పోలీసులకు పిర్యాదు చేశామని, పోలీసులు విచారణ చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులకు తమకు న్యాయం చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. ఎమ్మెల్యే పేరు చెప్పి తాను ఏలాంటి దౌర్జన్యాలకు పాల్పడలేదన్నారు. అసత్య ఆరోపణలతో తనని కేసులో ఇరికించేందకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. పాత్రికేయులు నిజానిజాలు తెలుసుకోవాలని కోరారు. కొందరు పాత్రికేయులు జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులిమి ఎమ్మెల్యే అఖిలప్రియకు చెడ్డ పేరు తీసుకొని వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయం ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మహాలక్ష్మికి శిరువెళ్లతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో అప్పులు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎవరిని అడిగి చెబుతారన్నారు. పాత్రికేయులకు ఇందుకు సంబంధించిన ఏమైనా ఆధారాలు కావాలంటే వాటిని చూపించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను కొనుగోలు చేసిన పొలం వద్దకు తనని వెళ్లకుండా మహాలక్ష్మి మాపైనే దాడి చేయడమే కాకుండా పోలీసు అధికారులకు తప్పుడు పిర్యాదు చేసిందని ఆరోపించారు. పోలీసులకు తనకు న్యాయం చేయాలని కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన గణేష్ నిమజ్జనం

**– ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో మూడోరోజు వినాయక నిమజ్జన వేడుకలు బందోబస్తు మధ్య ప్రశాంతంగా కొనసాగినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 2757విగ్రహాలు కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ డివిజన్‌లలో కర్నూలు 612, ఆదోని 143, ఎమ్మిగనూరు 832, పత్తికొండ 1170 విగ్రహాలు నిమజ్జనం జరిగాయని తెలిపారు. సిబ్బంది పటిష్ట బందోబస్తు చేపట్టడంతో ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాలు జరిగాయన్నారు. ఐదు, తొమ్మిది రోజుల్లో జరిగే వినాయక నిమజ్జనంలోకూడా ప్రజలు సహకరించాలన్నారు. మండపాలలో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో వర్షం కురిస్తే విద్యుత్ తీగల దగ్గర ఎటువంటి ప్రమాదం జరుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

# ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**– కలెక్టర్ పి.రంజిత్ బాషా**



వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా డిఈఓను ఆదేశించారు. శుక్రవారం మెగా డిఎస్‌సి 2025కు సంబంధించి నన్నూరు టోల్ ప్లాజా వద్దనున్న శ్రీనివాస బీఎడ్ కాలేజీలో నిర్వహిస్తున్న సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తూ వెరిఫికేషన్ గురించి అధికారులతో ఆరాతీశారు. సర్వర్ సమస్యలు లేకుండా, నిరంతర విద్యుత్ సౌకర్యంతో హైఇంటర్‌నెట్ స్పీడ్‌తో వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు ఎక్కడా ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలన్నారు. జాప్యం కాకుండా దృవీకరణ పత్రాల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్టిఫికేట్ల పరిశీలనకి సంబంధించి ఏరోజుకారోజు వ్యక్తిగత లాగిన్‌లలో సమాచారం అందుతుందని డిఈఓ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ అధికారులు అబ్రహం, ప్రతాపరెడ్డి, కడప ప్రాంతీయ సంచాలకులు శామ్యూల్, శ్రీనివాస బీఎడ్ కాలేజీ ఇంచార్జ్, హౌసింగ్ పిడి చిరంజీవి, డిఈఓ శామ్యూల్‌పాల్, నంద్యాల డిఈఓ జనార్ధన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలానికి తగ్గిన వరద..మూడు గేట్ల మూసివేత

- 6 గేట్ల ద్వారా నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న నీటి విడుదల
- ఇన్ ఫ్లో 1,94,807 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 1,65,473 క్యూసెక్కులు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఎగువ పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం తగ్గింది.దీంతో డ్యాం 9 గేట్లలో మూడు గేట్లను శుక్రవారం సాయంత్రం అధికారులు మూసివేశారు.ప్రస్తుతం 6 గేట్ల ద్వారా 1,59,636 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 65,837 క్యూసెక్కులు మొత్తంగా 1,65,473 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు.శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా శ్రీశైలం జలాశయానికి 1,94,807 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది.దీంతో డ్యాం నీటిమట్టం 881.80 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 197.9120 టీఎంసీలుగా నమోదైంది.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా గడచిన 24 గంటల వ్యవధిలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 30 వేల క్యూసెక్కులు,హెచ్ఎన్ ఎస్ఎస్ కు 2,430 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నీటి ఆవిరి రూపంలో 58 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 28,898 క్యూసెక్కుల నీటితో 14.480 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,374 క్యూసెక్కుల నీటితో 16.725 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశారు.

# ఉప ముఖ్యమంత్రితో చింత సురేష్ బాబు భేటీ



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింత సురేష్ బాబు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌తో భేటీ అయినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలోని బైవ్యూ హోటల్లో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం, రాజకీయ పరిణామాలపై క్షుణ్ణంగా పవన్ కళ్యాణ్‌కు వివరించినట్లు తెలిపారు.

# అక్రిడిటేషన్లు మరో మూడు నెలలు పొడిగింపు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జర్నలిస్టుల అక్రిడిటేషన్లు గడువును మరో మూడు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆగస్టు 31వ తేదీ వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టులు మూడు నెలలు పొడిగించుకోవచ్చని నవంబరు 2025వరకు లేదా నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియలో ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు.